జాతీయ బాలల దినోత్సవం



లోకేశ్వరంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



కుంటాల: కల్లూర్ కేజీబీవీలో విద్యార్థినులు



నిర్మల్‌టౌన్: ఆదర్శనగర్ అల్ఫోర్స్‌లో చిన్నారుల ప్రదర్శన

నిర్మల్‌టౌన్/మామడ/తానూరు/దిలావర్‌పూర్/నిర్మల్‌రూరల్/లక్ష్మణచాంద/ఖానాపూర్/దస్తురాబాద్/ముథోల్/కుంటాల/ముధోల్/భైంసాటౌన్/కుభీర్/లోకేశ్వరం/సోన్: జిల్లావ్యాప్తంగా ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అనంతరం పలు సాంస్కృతిక పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు నెహ్రూ జీవితచరిత్రను విద్యార్థులకు వివరించారు. పలు పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా కేంద్రంలోని ఆదర్శనగర్ అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాలలో చిన్నారులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మామడ మండలంలోని కొరిటికల్, రాయదారి, దిమ్మదుర్తి, పొన్కల్ పాఠశాలల్లో స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. తానూరులోని వాగ్దేవి పాఠశాలలో జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దిలావర్‌పూర్‌లోని విజేత పాఠశాల, సిర్గాపూర్ ఫ్లేర్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వాసవి, విజయ హైస్కూల్‌తోపాటు నిర్మల్‌రూరల్ మండలంలోని చిట్యాల, మంజులాపూర్, వెంగ్వాపేట్, సోమవార్‌పేట్ బాలికల ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఖానాపూర్‌లోని అంగడిబజార్ ఎసీఈ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన షేక్ ఉస్మాన్ అలీఖాన్ మ్యాజిక్ ప్రదర్శన ఆకట్టుకుంది. పట్టణంలోని విశ్వశాంతి ఇంగ్లిష్ మీడియం పాఠశాల, కేటీఎస్ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, నమూనా ఎన్నికలు నిర్వహించారు. కుంటాల మండలం కల్లూర్ కేజీబీవీలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఆయా పాఠశాలల్లో నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



భైంసాటౌన్: గౌతమి హైస్కూల్‌లో..



నిర్మల్‌లో వాసవి పాఠశాలలో చిన్నారుల నృత్యం



నిర్మల్‌లో విజయ హైస్కూల్‌లో..



నిర్మల్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో..



ఖానాపూర్‌లోని కేటీఎస్ పాఠశాలలో..



మామడ: కొరిటికల్ పాఠశాలలో..

నిర్మల్‌ను మరింత అభివృద్ధి చేస్తా

- ఇప్పటికే కాంగ్రెస్ కనుమరుగు, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఐకేరెడ్డి
- జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల తీసుకొస్తానని హామీ



నిర్మల్‌లో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్‌టౌన్: నిర్మల్‌ను మరింత అభివృద్ధి చేస్తానని కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్‌లో కాంగ్రెస్ కనుమరుగైందని ఆ పార్టీకి ఓటేస్తే వృథా అవుతుందని.. బీజేపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దని పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని చింతకుంటవాడ, పాతబస్టాండ్, పింజరిగుట్ట, పంజేషగల్లి, ఇస్లాంపుర, సోమవార్‌పేట్, నటరాజ్‌నగర్, మదీనాకాలనీ, గాయత్రిపురం, రాంనగర్‌లో ఇంటింటికీ వెళ్లి నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ కాలనీల అభివృద్ధి బాధ్యత నాదని వారికి హామీ ఇచ్చారు. తాము నిర్మల్ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తుంటే బీజేపీ అభ్యర్థి నిర్మల్‌లో ఉన్న ఇంజినీరింగ్ కళాశాలను హైదరాబాద్‌కు తరలించి అమ్ముకున్నాడని గుర్తు చేశారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, మాజీ చైర్మన్ అప్పాల గణేశ్, గండి రామన్న ఆలయ కమిటీ చైర్మన్ లక్కడి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ, పాకాల రాంచందర్, అప్పాల మహేశ్, సాయికష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాము తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి ఆలయంలో పూజలు..

పట్టణంలోని బంగల్ పేట్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని మంత్రి సతీసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. అనంతరం గౌతమ్‌రెడ్డి ఏర్పాటుచేసిన అన్నదానం ప్రారంభించి భక్తులకు వడ్డించారు.

బీఆర్ఎస్‌లో చేరిక

జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్మల్‌రూరల్ మండలం ముజ్గి గ్రామ మున్నూరు కాపు సంఘం సభ్యులు, రత్నాపూర్ కాండ్లీకి చెందిన బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సత్యనారాయణగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ అప్పాల గణేశ్, గౌతమ్‌రెడ్డి, తిరుపతిరెడ్డి ఉన్నారు.



సోన్: కడ్తాల్‌లో ప్రచారం చేస్తున్న నేతలు



సారంగపూర్: జామ్‌లో మంత్రి బంధువుల ప్రచారం

లక్ష్మణచాంద: నిర్మల్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి ఐకేరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ నాయకులు మండలకేంద్రంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, నారాయణ, ఓస మల్లు, సీరాజ్, రజినీకాంత్, భూమన్న పాల్గొన్నారు.

దిలావర్‌పూర్ మండలం బన్సపల్లిలో..

దిలావర్‌పూర్: ఐకేరెడ్డిని గెలిపించాలని మండలంలోని బన్సపల్లి గ్రామంలో మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ పి.వీ.రమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామ ఉపసర్పంచ్ ప్రభాకర్‌గౌడ్, ముత్యం తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్ మండలంలో మంత్రి కుటుంబసభ్యులు, బంధువుల ప్రచారం

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామంలో మంగళవారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి మద్దతుగా ఆయన కుటుంబసభ్యులు, బంధువులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కండెల భోజన్న, మహిపాల్ నారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు మహిపాల్ వనజ–శేఖర్, నర్సయ్య, దినేశ్, వీరన్న, రమేశ్, ప్రవీణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



బన్సపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

ఇంద్రన్నను గెలిపించాలని ప్రచారం

సోన్: మండలంలోని కడ్తాల్, గంజాల్, కూచన్‌పెల్లి, బొప్పారం, మాదాపూర్ గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే ఇంద్రన్నను నిర్మల్ ఎమ్మెల్యేగా గెలిపిద్దామని అన్నారు. కార్యక్రమంలో ముడుసు సత్యనారాయణ, సోన్ గ్రామ సర్పంచ్ వినోద్‌కుమార్, బండి లింగన్న, అర్జున్ లింగన్న, మేక ప్రేమ్‌కుమార్, విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కక్షిదారులకు న్యాయం చేయాలి

ఖానాపూర్: న్యాయవాది వృత్తిలోకి వచ్చిన యువత వృత్తిలో మెలకువలు నేర్చుకొని కక్షిదారులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని ఖానాపూర్ కోర్టు జడ్జి జితిన్‌కుమార్ అన్నారు. పట్టణానికి చెందిన అల్వాల నీరజ్‌సాయికి ఖానాపూర్ బార్ అసోషియేషన్‌లో సభ్యత్వం తీసుకున్నాడు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మంత్రరాజం సురేశ్.. యువకుడికి సభ్యత్వం అందించి సన్మానించారు. కమలాకర్, శ్రీనివాస్, ఆసీఫ్, రాజశేఖర్, రాజలింగం, రవి తదితరులున్నారు.

ఓటుహక్కుపై అవగాహన

లోకేశ్వరం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సోలమాన్‌రాజ్ అన్నారు. మంగళవారం మండలంలోని లోకేశ్వరం, రాజూర, మన్మద్ గ్రామాల్లో ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్ఐ బాలకృష్ణ, ఎస్సై సాయికుమార్ తదితరులు ఉన్నారు.

లహుజీ సాల్వే జయంతి

భైంసాటౌన్: పట్టణంలోని ఆరోవార్డులో మంగళవారం క్రాంతివీర్ లహుజీ సాల్వే జయంతి నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి జయంతిని స్వాతంత్ర్య సంకల్ప్ దివస్‌గా ప్రకటించాలని కోరారు. సాహెబ్‌రావు గడేకర్, మారుతి, రాజు, లఖన్, బాబురావ్ తదితరులున్నారు.

ప్రధానోపాధ్యాయుడికి వీడ్కోలు

భైంసారూరల్: మండలంలోని ఇలేగాం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్ ముధోల్ మండలం బోరిగాం పాఠశాలకు బదిలీపై వెళ్లారు. మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్‌ను సిబ్బంది, ప్రజలు సత్కరించి వీడ్కోలు పలికారు.

దళితుల విభజన సరికాదు

కడెం: ఎస్సీ వర్గీకరణ పేరిట దళితులను గ్రూపులుగా విభజించడం సరికాదని నేతకాని సంఘ రాష్ట్ర నాయకుడు దుర్గె వెంకటేశ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఐకమత్యంగా ఉన్న దళితులను రాజకీయ లబ్ధి కోసం వర్గీకరిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారని అన్నారు. వర్గీకరణతో చాలా వరకు ఉప కులాలు నష్టపోతాయని.. వర్గీకరణ చేయవద్దని డిమాండ్ చేశారు.

బాధితుడికి ఫౌండేషన్ అండ

సోన్: మండలంలోని గంజాల్ గ్రామానికి చెందిన బోయ నందు సోన్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. కొన్నేళ్ల కిందట బాలుడి తల్లిదండ్రులు చనిపోవడంతో నానమ్మ వద్ద ఉంటున్నాడు. మంగళవారం గ్రామీణ సపోర్ట్ ఫౌండేషన్ సభ్యులు నందుకు పుస్తకాలు, దుస్తులు, నోట్‌బుక్‌లు, బ్యాగ్ అందించి అండగా నిలిచారు. మేనేజర్ శ్రీనివాస్, సర్పంచ్ లావణ్య, యూత్ సభ్యులు వెంకటేశ్, రజిత పాల్గొన్నారు.

'ఆదర్శ'లో ఫుడ్ ఫెస్టివల్

కుంటాల: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈసందర్భంగా 60 మంది విద్యార్థులు 60 రకాల వంటకాలను తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం

కుభీర్: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం అఖిల భారత సహకార సంఘ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ సీఈవో క్రాంతికుమార్ సహకార జెండా ఏగురవేశారు. ఏడు రోజుల పాటు వారోత్సవాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. సిబ్బంది శివరాం, వెంకట్రాములు, ఉదయ్, గణేశ్, విశాల్ తదితరులు ఉన్నారు.

కుంటాలలో..

కుంటాల: మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం ఎదుట అఖిల భారత సహకార వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ కార్యదర్శి నాగభూషణం కార్యాలయం ఎదుట సంఘం జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, భోజేందర్, మహేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

కుంటాల: పోలింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా సౌకర్యాలు కల్పించాలని భైంసారూరల్ సీఐ నైలు అన్నారు. మంగళవారం మండలంలోని ఓలా గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలు తదితర మౌలిక వసతులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఎస్సై హన్మాండ్లు తదితరులు ఉన్నారు.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు తాగునీరు, మరుగుదొడ్డి తదితర కనీస సౌకర్యాలు కల్పించాలని ఎంపీడీవో సోలమాన్‌రాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాన్ని ఎంపీడీవో పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్, ఏపీవో జగన్నాథ్, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి

- అధికారంలోకి వచ్చాక మూడు నెలల్లో ఇళ్లు కట్టిస్తాం
- నిర్మల్ బీజేపీ అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి
- సారంగపూర్ మండలంలో ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యేగా గెలిపించాలని సారంగపూర్‌లో ప్రచారం చేస్తున్న నిర్మల్ బీజేపీ అభ్యర్థి మహేశ్వర్‌రెడ్డి

సారంగపూర్: ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని నిర్మల్‌బీజేపీ అభ్యర్థి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సారంగాపూర్, అడెల్లి, యాకర్‌పెల్లి, గొడిసెర, బోరిగాం, సాయినగర్, జామ్ గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలేటి మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ధాన్యం కొనుగోళ్లలో ఒక్క గింజ కూడా కోత విధించలేదని తెలిపారు. ఈఐదేళ్ల కాలంలో క్వింటాల్‌కు 8 నుంచి 10 కిలోల ధాన్యం కటేచేసి రైతుల నుంచి దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. మండలంలో దళితబంధు ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. అవినీతి, భూకబ్జాలకు పాల్పడే మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలంటే కమలం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ప్రధాని మోదీతో మాట్లాడి ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు కట్టించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు.

ఈ సందర్భంగా మండలంలోని బీరవెల్లి ఎంపీటీసీ కొరిపెల్లి లయ, ఆమెభర్త సాగర్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. మహేశ్వర్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. బోరిగాం, గొడిసెర, సారంగాపూర్, అడెల్లి గ్రామాల బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు బీజేపీలో చేరారు. రాంశంకర్‌రెడ్డి, చంద్రప్రకాశ్‌గౌడ్, వడ్డి రాజేందర్‌రెడ్డి, గంగారెడ్డి, మోహన్, మధు, కొరిపెల్లి రాజు, సాదు రాంరెడ్డి, ఇప్ప శ్రీకాంత్‌రెడ్డి, సామల వీరయ్య, సాగర్‌రెడ్డి, రాజేశ్వర్, మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు ఉన్నారు.

సోన్: మండలంకేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. నిర్మల్ ఎమ్మెల్యేగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జక్క రాజేశ్వర్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.



సోన్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

ధైర్యంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

నర్సాపూర్(జి): ప్రజలు ధైర్యంగా తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ డీఎస్పీ పి.గంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గొల్లమాడ గ్రామంలో పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ శ్రీనివాస్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సోన్: మండల కేంద్రంతోపాటు కడ్తాల్, పాక్‌పట్ల, మాదాపూర్ గ్రామాల్లో మంగళవారం సోన్ సీఐ నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో బీఎస్ఎఫ్ బలగాలు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల్లో న్యాకబందీ నిర్వహించి వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సై సంతోషం రవీందర్, బీఎస్ఎఫ్ బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని రాయపూర్‌కాండ్లీలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్సై సాయికుమార్ మాట్లాడుతూ అవాంఛనీయ ఘటనలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం వాహనాల తనిఖీ చేపట్టారు.



కుంటాల: ఓలాలో కవాతు చేస్తున్న పోలీసులు

తానూరు: మండలంలోని జౌలా(కే) గ్రామంలో మంగళవారం పోలీసులు కవాతు నిర్వహించారు. ముధోల్ సీఐ వినోద్, ఎస్సై సందీప్, 40 మంది పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కుంటాల: ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని భైంసారూరల్ సీఐ నైలు పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మంగళవారం మండలంలోని ఓలా, కుంటాల గ్రామాల్లో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. వారి వెంట ఎస్సై హన్మాండ్లు, హెడ్‌కానిస్టేబుల్ ఆస్టం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కుంటాల: మండలంలోని, ఓలా, కల్లూర్, లింబా(కే), కుంటాల గ్రామాల్లో ఎస్సై హన్మాండ్లు ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. అక్రమంగా మద్యం, డబ్బు తరలిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలు పాటించి సహకరించాలని ఆయన కోరారు. వారి వెంట పోలీసులు ఉన్నారు.

గెలిపిస్తే.. అభివృద్ధి చేసి చూపిస్తా

- ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్



కడెం: కొండుకూర్‌లో జాన్సన్ విజయసంకేతం

కడెం: ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ అన్నారు. మండలంలోని కొత్తమద్దిపడగ, ధర్మాజీపేట్, కన్నాపూర్, కొండుకూర్, అంబారిపేట్, పాండ్వపూర్, నవాబ్‌పేట్ తదితర గ్రామాల్లో మంగళవారం జాన్సన్ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, జీవన్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు వేణుగోపాల్, ఏఎంసీ డైరెక్టర్ మంగ, సర్పంచ్‌లు శ్రీకాంత్‌యాదవ్, వెంకటేశ్, నాయకులు స్టీఫెన్, లచ్చన్న తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎర్వచింతల్‌లో ఉపసర్పంచ్ దేవేందర్, వార్డు సభ్యుడు పరమేశ్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి జాన్సన్ నాయక్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఉట్నూర్‌రూరల్: బీఆర్ఎస్ ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరుతూ మండలంలోని పెర్కగూడ, వేణునగర గ్రామాల్లో వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, ప్యాక్స్ చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీరాం జాదవ్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, నాయకులు మర్సుకోల తిరుపతి, హరినాయక్, జగ్జీవన్ శ్యాం, రవీందర్, హరీష్, స్వామి, బాబా, శ్యాం, ఆశన్న, మహేందర్, భూమన్న, బల్వంత్, వినోద్ ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి

ఇంద్రవెల్లి: బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె అన్నారు. మండలంలోని సట్వాజీగూడ, బుర్సన్‌పటర్, మర్కగూడ గ్రామాల్లో మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటేసి ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని కోరారు. నాగోబా ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం తుకారం, ఎంపీటీసీలు కోవా రాజేశ్వర్, మండల కోఆప్షన్ సభ్యులు మీర్జా జీలానిబేగ్, నాయకులు కోరెంగా సుంకట్‌రావ్, డోంగ్రె గణేశ్, పర్సురాం నాయక్, శివాజీ, ధన్‌రాజ్, బాబు వాగ్మారే, కాలే శివాజీ ఉన్నారు.



మర్కగూడలో ప్రచారం చేస్తున్న నాయకులు

కొనుగోలు కేంద్రం ప్రారంభం

కడెం: మండలంలోని చిన్నబెల్లాల్ పంచాయతీలోని నర్సింగాపూర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏడీసీసీ కడెం బ్రాంచ్ మేనేజర్ రాజేశ్వర్‌రావు ప్రారంభించారు. పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఏ గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2203, బీ గ్రేడ్ రకానికి రూ.2183 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఈవో రాజేందర్, రైతులు సునీల్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్ మండలంలో..

దస్తురాబాద్: మండలంలోని మున్యాల, చెన్నూర్ గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కడెం ఏడీసీసీ మేనేజర్ రాజేశ్వర్‌రావ్ ప్రారంభించారు. రైతులు దళారులకు అమ్మి నష్టపోవద్దని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈవో రాజేందర్, రాజన్న, రఘు తదితరులు ఉన్నారు.